RNI-TELTEL/2017/72695

శుభ తెలంగాణ

9 అక్టోబర్ 2022

ఆదివారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 5, సంచిక :221

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

# లవంగం గారిని ఇలాగే వదిలేయొద్దు

కేసీఆర్ నల్లపిల్లితో క్షుద్రపూజలు చేస్తాడన్న బండి సంజయ్...

ఎర్రగడ్డలో బెడ్ ఖాళీగా ఉందన్న కేటీఆర్

బీఆర్ఎస్ వెనుక తాంత్రికుడి సలహా ఉందన్న బండి సంజయ్

మూడు నెలలకోసారి తాంత్రిక పూజలు చేస్తాడని వెల్లడి






హైదరాబాద్(శుభ తెలంగాణ): సీఎం కేసీఆర్ ఫాంహౌస్ లో తాంత్రిక పూజ లు చేస్తాడని, టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ మార్చ డం వెనుక ఓ తాంత్రికుడి సల హా ఉందని తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ వెల్లడిం చడం తెలిసిందే. కేసీఆర్ ఫాం హౌస్ లో ప్రతి మూడు నెలల కోసారి నల్లపిల్లితో పూజలు చేస్తాడని, గతంలో ఓ యువ కుడు అనుమా నాస్పద స్థితిలో

వివరాలు 2లో..

## మజ్లిస్‌ను కేసీఆర్ పెంచి పోషిస్తుండు



హైదరాబాద్(శుభ తెలంగాణ): మజ్లిస్‌ను సీఎం కేసీఆర్ పెంచి పోషిస్తున్నారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. కేసీఆర్ అండతోనే మజ్లిస్ నాయకులు దాడులకు తెగబడుతున్నారని మండిపడ్డారు. శనివారం మలక్ పేటకు చెందిన టీఆర్ఎస్ నాయకులు ఎంపీ లక్ష్మణ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కేసీఆర్, ఎంఐఎంపై విమర్శలు

వివరాలు 2లో..

## గ్రేటర్ హైదరాబాద్‌లో భారీ వర్షం



హైదరాబాద్(శుభ తెలంగాణ): : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భారీగా వర్షం కురుస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు చోట్ల రోడ్లపై వరద నీరు నిలిచిపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. పంజాగుట్ట, బేగంపేట, సికింద్రాబాద్, ఉప్పల్, నాగోల్, ఎల్బీనగర్, దిల్ షుక్ నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఖైరతాబాద్, మాదాపూర్, కొండాపూర్,

వివరాలు 2లో..

## ఫాంహౌస్‌లో కేసీఆర్ క్షుద్రపూజలు

- కేసీఆర్ పై బండి సంజయ్ విమర్శనాస్త్రాలు
- తాంత్రిక పూజ తర్వాతే కొత్త పార్టీ ప్రకటించారని వెల్లడి
- తాంత్రికుడి సూచనల మేరకే కేసీఆర్ నడుచుకుంటున్నాడని వ్యాఖ్యలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): జాతీయ రాజకీయాల్లోకి వెళుతున్న తెలంగాణ సీఎం కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీగా మార్చడం తెలిసిందే. దీనిపై తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ స్పందించారు. ఒక తాంత్రికుడి సూచనల మేరకే కేసీఆర్ టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చాడని ఆరోపించారు. కేసీఆర్ చాలా రోజుల నుంచి తాంత్రిక పూజలు చేస్తున్నాడని తెలిపారు. టీఆర్ఎస్ పేరును కొనసాగిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ అధికారంలోకి వచ్చే అవకాశాలు లేవని

వివరాలు 2లో..

# రాజ్యసభలో టీఆర్ఎస్ పక్షం బీజేపీలో విలీనం కాబోతోంది

**మునుగోడు ఉప ఎన్నికపై మీడియా సమావేశంలో రేవంత్ సంచలన వ్యాఖ్యలు**

- రాజ్యసభలో టీఆర్ఎస్‌కు ఏడుగురు ఎంపీలు ఉన్నారని వెల్లడి
- వారిలో నలుగురు ఎంపీలు బీజేపీలో చేరేందుకు సిద్ధపడ్డారని ఆరోపణ
- మరో ఎంపీని కలుపుకుని టీఆర్ఎస్ పక్షాన్ని బీజేపీలో విలీనం చేయనున్నారన్న రేవంత్
- మిగిలిన ముగ్గురు ఎంపీల పేర్లనూ ప్రకటించిన వైనం



వివరాలు 2లో..

హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలో అధికార పార్టీ టీఆర్ఎస్‌పై కాంగ్రెస్ పార్టీ తెలంగాణ శాఖ (టీపీసీసీ) అధ్యక్షుడు రేవంత్ రెడ్డి శనివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. మునుగోడు ఎన్నికలపై శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యసభలో టీఆర్ఎస్ పక్షం మొత్తంగా బీజేపీలో విలీనం కాబోతోందని రేవంత్ రెడ్డి చెప్పారు. ఇందుకు సంబంధించి మొత్తం తతంగం పూర్తి అయ్యిందని, అతి త్వరలోనే ఈ పరిణామం జరిగి తీరుతుందని ఆయన చెప్పారు. ప్రస్తుతం రాజ్యసభలో టీఆర్ఎస్‌కు ఏడుగురు సభ్యులు ఉన్నారని చెప్పిన రేవంత్ రెడ్డి... వారిలో ఇప్పటికే నలుగురు ఎంపీలు బీజేపీలో చేరిపోయేందుకు సిద్ధపడ్డారని తెలిపారు. ఇక మిగిలిన ముగ్గురు సభ్యుల్లో కేవలం ఒక్కరు మాత్రం ఈ నలుగురితో కలిస్తే... మొత్తంగా రాజ్యసభలో టీఆర్ఎస్ పక్షాన్ని బీజేపీలో విలీనం చేసేందుకు యత్నాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. బీజేపీలో చేరిపోయేందుకు సిద్ధపడ్డ నలుగురు ఎంపీల పేర్లను రేవంత్ రెడ్డి ప్రస్తావించకున్నా... మిగిలిన ముగ్గురి పేర్లను మాత్రం ప్రస్తావించడం గమనార్హం. కె.కేశవరావు, కేఆర్ సురేశ్ రెడ్డి, బడుగు లింగయ్యలు మిగిలిన ముగ్గురు

## కోమటిరెడ్డి బ్రదర్స్ మాట్లాడే ప్రతి మాట అబద్ధమే



హైదరాబాద్(శుభ తెలంగాణ): 20వేల కోట్ల కాంట్రాక్టు పొందిన అని బహిరంగంగా చెప్పిన రాజగోపాల్ రెడ్డి పెద్ద దొంగ అని మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. ఈ విషయంపై ఈసీకి కూడా కంప్లైంట్ చేస్తామన్నారు. దిగజారుడు రాజకీయాలు చేసి..త్యాగం చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ మాట్లాడే ప్రతి అక్షరం అబద్ధమేనని విమర్శించారు. తెలంగాణ ప్రగతిని చూసి ఓర్వలేక బీజేపీ దుర్బుద్ధితో ఉపఎన్నికను తీసుకొచ్చిందని జగదీష్ రెడ్డి మండిపడ్డారు. ప్రజలు బాగా ఆలోచించి అభివృద్ధి చేసే పార్టీకే పట్టం కట్టాలని కోరారు. బీజేపీకి ఓటేస్తే మోటార్లకు మీటర్లు వస్తాయని..అన్ని రేట్లు పెరుగుతాయని చెప్పారు. టీఆర్ఎస్ ను గెలిపిస్తే పెండింగ్ పనులు అన్నీ పూర్తి చేస్తామని..అభివృద్ధి పనులు కొనసాగుతాయని వివరించారు. అందుకే ఆయనకి పోటీ చేసే హక్కు లేదు. ప్రజలు నిలదీసే పరిస్థితి వచ్చింది. గట్టిగా ఆడిగేందుకు జనం సిద్ధంగా ఉన్నారు.



## ఈ పట్టుచీర సువాసనలతో గుభాళిస్తుంది!

27 సుగంధ ద్రవ్యాలతో రూపొందిన పట్టు చీర

సిరిసిల్ల చేనేత కార్మికుడు నల్ల విజయ్ చేతుల్లో రూపకల్పన

ఆవిష్కరించిన మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు

హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలోని సిరిసిల్ల చేనేత కార్మికులకు పుట్టినిల్లు. ఇక్కడి నేతన్నల చేతుల్లో ఎన్నెన్నో వినూత్న వస్త్రాలు తయారవుతూ ఉంటాయి. ఇక పట్టుచీరల విషయానికి వస్తే... సిరిసిల్ల నేతన్నలు నేసే పట్టు చీరలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. వస్త్రాలను నేసే ఇక్కడి నేతన్నలు నిత్యం ఏదో ఒక కొత్త తరహా పద్ధతిని అవలంబిస్తూ ఉంటారు. తమ వినూత్న రీతులతోనే వార్తల్లో వ్యక్తులుగా నిలుస్తూ ఉంటారు. తాజాగా అలాంటి ఘటనే ఒకటి

వివరాలు 2లో..

## నిబంధనలు ఉల్లంఘించిన మూడు పబ్బులపై కేసులు నమోదు

రాత్రి 10 గంటలు దాటితే పబ్‌లలో సౌండ్ వద్దన్నహైకోర్టు

హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేసిన అమ్నీషియా,ఎయిర్ లైవ్, జీరో 40 పబ్‌లు

కేసులు నమోదు చేసిన హైదరాబాద్ పోలీసులు



వివరాలు 2లో..

హైదరాబాద్(శుభ తెలంగాణ): హైదరాబా ద్ పరిధిలోని పబ్‌లలో రాత్రి వేళ పరిమితికి మించి సౌండ్‌లు వినిపిస్తున్న వైనంపై ఇదివరకే తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. అంతేకా కుండా ఇకపై రాత్రి 10 గంటలు దాటితే నగరంలోని ఏ పబ్‌లో కూడా సౌండ్ వినిపించరాదని కూడా హైకోర్టు ఆదేశిం చింది. అయితే హైకోర్టు ఆదేశాలను పబ్‌లు యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నాయి. ఈ వ్యవహా రంపై దృష్టి సారించిన హైద రాబాద్ పోలీసులు శనివారం నగరం లోని 3 పబ్‌లపై

## మునుగోడులో బీజేపీ అభ్యర్థిగా రాజగోపాల్ రెడ్డి



- అధికారిక ప్రకటన చేసిన కాషాయదళం
- మునుగోడులో ఎన్నికల కోలాహలం
- నవంబరు 3న పోలింగ్
- ప్రకటన విడుదల చేసిన బీజేపీ హైకమాండ్

హైదరాబాద్(శుభ తెలంగాణ): మును గోడు అసెంబ్లీ స్థానానికి వచ్చే నెలలో ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో, ఆయా పార్టీలు తమ అభ్యర్థులను అధికారికంగా ప్రకట ిస్తున్నాయి. మునుగోడులో తాజా మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఈ మేరకు నేడు బీజేపీ హైకమాండ్ అధికా రికంగా ప్రకటించింది. దేశంలో మరో రెండు అసెంబ్లీ నియోజ కవర్గాల ఉప ఎన్నికల అభ్యర్థుల పేర్లను కూడా బీజేపీ తన ప్రకటనలో వెల్లడిం చింది. తెలంగాణ

వివరాలు 2లో..

## ఫాంహౌస్‌లో కేసీఆర్ క్షుద్రపూజలు

-మొదటి పేజీ తరువాయి

ఆ తాంత్రికుడు చెప్పిన తర్వాత, తాంత్రిక పూజ జరిపి బీఆర్ఎస్ పార్టీని ప్రకటించారని బండి సంజయ్ వివరించారు. తాంత్రికుడి సూచనల మేరకే కేసీఆర్ నడుచుకుంటున్నాడని తెలిపారు. "నాకు ముందే అనుమానం వచ్చింది. ఒక జెండా లేదు, అజెండా లేదు... ఏంచేస్తాడో చెప్పలేదు... టీఆర్ఎస్ ను కాస్తా బీఆర్ఎస్ అన్నాడు... అయిపోయింది! ఈయన పెద్ద పూజారిలాగా ముహూర్తం కూడా పెట్టాడు. సార్ కరెక్ట్ గా ముహూర్తం ప్రకారం చేస్తున్నాడని ప్రజలు అనుకోవాలని ఆ విధంగా చేశాడు. ఆ ముహూర్తం కూడా తాంత్రికుడు చెప్పిన ముహూర్తమే. దేవుడి మీద నమ్మకంలేదు, ప్రజల మీద నమ్మకం లేదు, ప్రజాస్వామ్యం మీద నమ్మకంలేదు... ఆయన ఇప్పుడు దెయ్యాల పూజలు, రాక్షస పూజలు, క్షుద్రపూజలు నమ్ముతున్నాడు. సీఎం అయిన తర్వాత సచివాలయానికి వెళితే కొంప కొల్లేరవుతుందని ఇదే తాంత్రికుడు చెబితే అప్పటి నుంచి సచివాలయానికి వెళ్లడం బంద్ చేశాడు. దేశంలో సచివాలయానికి వెళ్లని ముఖ్యమంత్రి ఎవరంటే ఈయనే. దుబ్బాకలో ఓడిపోతివి, హుజూరాబాద్ లో ఓడిపోతివి, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో వ్యతిరేక ఫలితాలే వచ్చాయి. దాంతో మళ్లీ తాంత్రికుడ్ని అడిగితే, ఆ సచివాలయం వైబ్రేషన్స్ ఇంకా నీ మీద పడుతూనే ఉన్నాయి అని చెప్పాడు. దాంతో కేసీఆర్ సచివాలయం కూలగొట్టుడు షురూ చేశాడు" అని వివరించారు.

## లవంగం గారిని ఇలాగే వదిలేయొద్దు

-మొదటి పేజీ తరువాయి

ఫాంహౌస్ లో మృతి చెందితే, ఆ కేసు ఏమైందో కూడా తెలియ దని అన్నారు. ఎన్ని క్షుద్రపూజలు చేసినా పరిస్థితి మారకపోవడం తో తాంత్రికుడి సూచన మేరకే టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చాడని బండి సంజయ్ పేర్కొన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రి కేటీఆర్ ఘాటుగా స్పందించారు. ఈ లవంగం గారిని ఇలాగే వదిలేయకండిరా బీజేపీ బాబులూ అంటూ వ్యాఖ్యానించారు. పిచ్చి ముదిరి త్వరలో కరవడం మొదలుపెడ్తాడేమో అంటూ వ్యంగ్యం ప్రదర్శించారు. మతిలేని మాటలతో సమాజానికి ప్రమాదకరంగా తయారయ్యాడని కేటీఆర్ విమర్శించారు. ఎర్రగడ్డలో బెడ్ తయారుగా ఉంది... తొందరగా తీసుకెళ్లి వైద్యం చేయించుకోండి అంటూ సెటైర్ వేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన వ్యాఖ్యల వీడియోను కూడా కేటీఆర్ పంచుకున్నారు.

## రాజ్యసభలో టీఆర్ఎస్ పక్షం బీజేపీలో విలీనం కాబోతోంది

-మొదటి పేజీ తరువాయి

ఎంపీలని తెలిపారు. వీరిలో ఎవరో ఒకరిని తమవైపునకు తిప్పుకునేందుకు ఆ నలుగురు ఎంపీలు యత్నాలు సాగిస్తున్నారని తెలిపారు. ఈ మంత్రాంగం వెనుక టీఆర్ఎస్ అధిష్ఠానం ఉందేమోనని కూడా ఆయన అనుమానం వ్యక్తం చేశారు. కేసీఆర్ అధికారిక నివాసంలో ఉండి బాగా ఎదిగి ఇటీవలే బయటకు వచ్చిన ఓ ఎంపీ ఆధ్వర్యంలోనే ఇదంతా జరుగుతోందని ఆయన చెప్పారు. రాజకీయ పరిణామాలకు సంబంధించి ఇప్పటిదాకా తాను చెప్పిన ప్రతి మాట జరిగిందన్న రేవంత్... రాజ్యసభలో టీఆర్ఎస్ పక్షం బీజేపీలో విలీనం కావడం కూడా జరిగి తీరుతుందని చెప్పారు.

## మజ్లిస్‌ను కేసీఆర్ పెంచి పోషిస్తుండు

-మొదటి పేజీ తరువాయి

గుప్పించారు. టీఆర్ఎస్, ఎంఐఎం మైత్రి విడదీయరానిదంటూ ఎద్దేవా చేశారు. టీఆర్ఎస్ కార్యకర్తలపై ఎంఐఎం వాళ్లు దాడులకు తెగబడుతున్నారని, కానీ కేసీఆర్ మాత్రం ఇవేమీ పట్టించుకోరని తెలిపారు. అందుకే ఇక్కడి టీఆర్ఎస్ నేతలు బీజేపీలో చేరుతున్నారని లక్ష్మణ్ చెప్పారు. ఎంఐఎం అంటే కేసీఆర్ కు భయమని, అందుకే వాళ్లు ఏం చేసినా చూస్తూ ఊరుకుంటారని విమర్శించారు.

దమ్ముంటే పాత బస్తీలో పన్నులు వసూలు చేయాలని కేసీఆర్ కు సవాల్ విసిరారు. ఎంఐఎం పార్టీని ఎదుర్కొనే దమ్మున్న ఒకే ఒక పార్టీ బీజేపీ అని పేర్కొన్న లక్ష్మణ్... మజ్లిస్ ఆగడాలను ఏమాత్రం సహించేది లేదంటూ హెచ్చరించారు. చిట్ చాట్ అంటూ కేటీఆర్ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పై చవకబారు వ్యాఖ్యలు చేశారని ఆయన మండిపడ్డారు. మోహన్ భగవత్ కాలి గోటికి కూడా కేటీఆర్ సరిపోరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన సాహసాలు, త్యాగాల ముందు మీరెంతా అంటూ కేటీఆర్ ను ప్రశ్నించారు. బీఆర్ఎస్ పేరుతో దేశాన్ని దోచుకోవడానికి కేసీఆర్ బయలుదేరారని, కానీ ఆయన ఆటలు జాతీయ స్థాయిలో సాగబోవని లక్ష్మణ్ స్పష్టం చేశారు.

## ఈ పట్టుచీర సువాసనలతో గుభాళిస్తుంది!

-మొదటి పేజీ తరువాయి

చోటుచేసుకుంది. సిరిసిల్లకు చెందిన చేనేత కార్మికుడు నల్ల విజయ్ సరికొత్త ఆలోచన చేశాడు. 27 సుగంధ ద్రవ్యాలతో ఓ పట్టు చీరను నేశాడు. ఇతరత్రా పట్టుచీరల మాదిరే ఈ పట్టుచీరకు వినియోగించిన దారాలను ఆయన సుగంధ ద్రవ్యాలతో కూడిన ద్రావణంలో ముంచి మరీ చీరను నేశాడు. వెరసి ఈ చీరను అలా విప్పగానే... సువాసనలు విరజిమ్ముతున్నాయి. ఈ చీరను మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులు శనివారం ఆవిష్కరించారు. నూతన ఆవిష్కరణలతో సాగుతున్న విజయ్‌ను మంత్రులు అభినందించారు.

## నిబంధనలు ఉల్లంఘించిన మూడు పబ్బులపై కేసులు నమోదు

-మొదటి పేజీ తరువాయి

కేసులు నమోదు చేశారు. నగరంలోని అమ్నీషియా, ఎయిర్ లైవ్, జీరో 40 పబ్‌లు శుక్రవారం రాత్రి 10 గంటలు దాటినా డీజే సౌండ్లతో తమ కస్టమర్లను రంజింపజేశాయి. ఈ ఘటనలపై సమాచారం అందుకున్న పోలీసులు 3 పబ్‌లపై కేసులు నమోదు చేశారు. సౌండ్ పొల్యూషన్‌కు సంబంధించి హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేసిన కారణంగానే ఈ పబ్‌లపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# గ్రేటర్ హైదరాబాద్‌లో భారీ వర్షం

-మొదటి పేజీ తరువాయి

శేరిలింగంపల్లి, చందానగర్ ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. చాలాచోట్ల రోడ్లపై ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆఫీసుల నుంచి తమ ఇండ్లకు చేరుకుంటున్న ఉద్యోగులు, కూలీలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. మరోవైపు..హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోనూ వర్షం కురుస్తోంది. రంగారెడ్డి జిల్లాలోని నార్సింగి, కోకాపేట్, గండిపేట, మణికొండ, పుప్పాల్ గూడా, హిమాయత్ సాగర్, బండ్లగూడ జాగిర్, కిస్మత్ పూర్, హైదర్ షాకోట్ వంటి ప్రాంతాల్లోనూ వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్ లో అత్యధికంగా 4.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. చందానగర్ లో 4.3 సెంటీమీటర్లు, అత్తాపూర్ లో 2.3 సెంటీమీటర్లు, మియా పూర్ లో 1.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. భారీ వర్షంతో బంజారాహిల్స్ లోని రోడ్లపై వరద నీరు నిలిచిపో వడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**వనపర్తి జిల్లాలో ముగ్గురు గల్లంతు**

వనపర్తి జిల్లా మదనాపూర్ సమీపంలో కాజ్ వే పై వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. కాజ్ వే దాటుతూ బైక్ పై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు గల్లంతయ్యారు. ఈ ఘటన దృశ్యాలను అక్కడే ఉన్న కొందరు తమ సెల్ ఫోన్లలో చిత్రీకరించారు. గల్లంతు అయిన వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

# మునుగోడులో చిన్న పార్టీల పాత్ర ఎలా ఉండబోతోంది..?




మునుగోడు ఉప ఎన్నికలో మూడు ప్రధాన పార్టీలు హోరాహోరాగా తలపడుతున్నాయి. తమ రాజకీయ భవిష్యత్తు కోసం ప్రతిష్టాత్మకంగా పరిగణిస్తూ అమీతుమీ తేల్చుకునే రీతిలో పోటీ చేస్తుండడం ఉత్కంఠ రేపుతోంది. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీ తరపున బరిలోకి దిగారు. తమ సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ పాల్వాయి స్రవంతిని ఎన్నిక బరిలో నిలిపింది. టీఆర్ఎస్ పార్టీ.. జాతీయ పార్టీగా మారుతున్న కీలక తరుణంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి బీఫాం ఇచ్చి ఉప ఎన్నిక బరిలోకి దింపింది. మూడు ప్రధాన పార్టీలు నువ్వానేనా అన్నట్టుగా బరిలో దిగుతున్నా... చిన్నపార్టీల రోల్ ఈ ఎన్నికల్లో ఎలా ఉండబోతుందనేది రాజకీయ వర్గాల్లో చర్చనీయంశంగా మారింది. చాలా ఎన్నికల్లో ఒకటి లేదా రెండు శాతం ఓట్లతో ప్రభుత్వాలే మారిపోయిన ఉదంతాలు చరిత్రలో ఎన్నో ఉన్నాయి. ఈ నేపథ్యంలో మునుగోడు ఉప ఎన్నిక రాబోయే సాధారణ ఎన్నికలకు రెఫరెండంలా మూడు ప్రధాన పార్టీలు పరిగణిస్తున్నట్లు ఢీకొంటున్నాయి. ఇంతటి ప్రతిస్టాత్మక ఉప ఎన్నికలో ఎవరికి మేలు జరగనుంది..? నియోజకవర్గంలో ఎక్కువ శాతం బీసీ, ఎస్సీ ఓటర్లే ఉండగా.. వాళ్ల ఓట్లను ఎవరు కొల్లగొట్టబోతున్నారన్నది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

**అన్ని పార్టీలకు సవాల్ గా ఉప ఎన్నిక**

మునుగోడు ఉప ఎన్నికను అన్ని పార్టీలు చాలెంజింగ్ గా తీసుకున్నాయి. ఎవరు గెలిచినా, ఓడినా రానున్నసాధారణ ఎన్నికల్లో ఆయా పార్టీలపై ఎఫెక్ట్ ఉండే అవకాశాలు కనిపిస్తుండడంతో సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. కీలకమైన ఉప ఎన్నికకు నెల రోజులు కూడా సమయం లేకపోవడంతో ఇప్పటికే నియోజకవర్గంలో మకాం వేసిన ప్రధాన పార్టీల ముఖ్యనేతలు ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు. టీఆర్ఎస్ నుంచి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బీజేపీ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి పాల్వాయి స్రవంతి తమ ప్రచారంతో జోరు పెంచారు.

**సై అంటున్న చిన్న పార్టీలు**

మునుగోడు ఉప ఎన్నికలో చిన్నపార్టీలు కూడా సై అంటున్నాయి. ఓవైపు అభ్యర్థుల వేట సాగిస్తూనే ప్రచారానికి రెడీ అయ్యాయి. కొన్నిపార్టీలు ప్రధాన పార్టీలకు మద్దతు ఇస్తుండగా, టీడీపీ, జనసేన, వైస్సార్ టీపీ పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయించినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే.. ఈ పార్టీలకు కాస్తో కూస్తో ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ పోలింగ్ సమయంలోగా ఎవరికి మద్దతు ఇస్తారు..? వారి ఓట్లు ఏ పార్టీకి వెళ్తాయనే దానిపై నాయకులు లెక్కలు వేస్తూ విశ్లేషిస్తున్నారు. బీఎస్పీ తరపున ఇప్పటికే ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రచారం చేస్తున్నారు. బీఎస్పీ తరపున బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆందోజ్ శంకరాచారికి బీఫాం ఇచ్చి బరిలోకి దింపారు. ప్రజాశాంతి పార్టీ తరపున ప్రజాగాయకుడు గద్దర్ ను పోటీలో పెట్టాలని కేపాల్ నిర్ణయించుకున్నారు. ఇప్పటికే ప్రజాశాంతి పార్టీలో గద్దర్ చేరి, ఆ పార్టీ కండువా కప్పుకున్నారు. బీసీ, ఎస్సీల ఓట్లు అధికంగా ఉన్నందున తమలాంటి పార్టీలకే మేలు జరుగుతుందని, అందుకే గద్దర్ రంగంలోకి దింపామని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇవాళ ఆయన పార్టీ ఆఫీసు వద్దకు వచ్చి లోపలికి వెళ్లకుండానే వెనుదిరగి వెళ్లిపోవడం రాజకీయ వర్గాల్లో కలకలం సృష్టించింది.


**మునుగోడులో మొత్తం 2 లక్షల 20వేల ఓట్లు**

మునుగోడు నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2లక్షల 20వేల వరకు ఉండగా ఇప్పటి వరకు ఇక్కడ లెఫ్ట్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ మాత్రమే గెలిచాయి. ఇందులో టిఆర్ఎస్, కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేయగా, బీజేపి మాత్రం టిడిపితో పొత్తు పెట్టుకుంది. 2019 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటిచేసి 12వేల ఓట్లు సాధించింది. తెలుగుదేశం పార్టీకి కొంత ఓటు బ్యాంకు ఉండగా వారి ఓట్లు ఎటువైపు మళ్లుతాయో అంచనా వేయలేని పరిస్థితి ఉంది.

ఈసారి బీజేపీ గుర్తుతో రాజగోపాల్ రెడ్డి ఒంటరిగానే బరిలోకి దిగుతుండటం, గతంలో కంటే బీజేపీకి సానుకూలత పెరగడం, వరుస ఉప ఎన్నికల్లో బీజేపీ తిరుగులేని విజయాలు, అధికార గులాబీ పార్టీ వైఫల్యాలు లాంటి కారణాలు బీజేపీకి కలిసొచ్చే అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే ఇది కాంగ్రెస్ సీటు కావడం బీజేపీకి పెద్ద సవాల్ గా మారిందని, బీజేపి గెలవడం ద్వారా రాష్ట్రంలో ఆ పార్టీకి మేలు జరిగే అవకాశముంటుందని చెబుతున్నారు. మరోవైపు ఈసారి కూడా టీఆర్ఎస్ ఓడిపోతే వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారు. చిన్నపార్టీలకు కొంత ఓట్లు వచ్చినా అవి ఎటునుంచి చీలి ప్రధాన పార్టీలకు దెబ్బతీస్తాయో తేలాల్సి ఉందని రాజకీయ విశ్లేషకులు నగేష్ చెబుతున్నారు. మునుగోడులో పోటీ చేసేవారిలో ప్రధాన పార్టీలు అగ్రవర్ణాలకే టిక్కెట్లు ఇచ్చినందున బీసీల సంగతి ఏంటనే ప్రశ్న తెరపైకి వస్తోంది. ఉపఎన్నిక సమయంలో ఏ కులానికి ఇచ్చారనేది ప్రామాణికత ఉండదనే వాదన ఉన్నా.. కొంత ఆ కులాల ఓట్లు చీలే ప్రమాదముందని అంచనా వేస్తున్నారు. బీసీ ఓట్లే 70శాతానికి పైగా ఉండగా, ఎస్సీ, ఎస్టీలవి 20 శాతం వరకు ఉన్నాయి. ప్రధానంగా గౌడ, ముదిరాజ్, పద్మశాలీ, ఎస్సీ సామాజికవర్గాల వారు అధికంగా ఉన్నారు. ఈ సామాజికవర్గాలను ఎవరు ఆకట్టుకుంటే వారికి కలిసొస్తుందని అంచనా వేస్తున్నారు. బీసీలకు ఇస్తామన్నబీసీ బంధు, రుణాలు లాంటివి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోవడంపై జనాలు వ్యతిరేకతతో ఉన్నారని బీసీ సంఘాలు చెబుతున్నాయి. మునుగోడులో పోటీచేసే ప్రధాన పార్టీ అభ్యర్థులు ఓసి క్యాటగిరివాళ్లే ఉండగా, చిన్నపార్టీల్లో బీసీ, ఎస్సీలకు చెందిన వారు పోటీ చేస్తున్నారు. అయితే మునుగోడు జనం ఎటువైపు మళ్లుతారనేది తేలాల్సి ఉంది. మరోవైపు చిన్నపార్టీలు ఇచ్చే మద్దుతు ప్రధాన పార్టీలకు ఏ రకంగా పనికొస్తుంది..? పోటీ చేస్తే వారి ఓట్లు చీలడం ద్వారా ఎవరికి మేలు జరుగుతుందనేది ఫలితాల తర్వాత తేలే అవకాశం ఉంది.

## 24 గంటలు సమయం ఇస్తా... ఆరోపణలు నిజమని నిరూపించగలవా?:

### కేటీఆర్ కు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సవాల్



కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి రూ.18 వేల కోట్ల విలువైన కాంట్రాక్టు దక్కిందని, అందుకు ప్రతిగా ఆయన బీజేపీలో చేరారని, ఇది క్విడ్ ప్రో కో అని తెలంగాణ మంత్రి కేటీఆర్ ఆరోపణలు చేయడం తెలిసిందే. దీనిపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకునే సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు. "కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్)కు బహిరంగ సవాల్ విసురుతున్నా. నీకు 24 గంటల సమయం ఇస్తున్నా. నాపై చేసిన క్విడ్ ప్రో కో ఆరోపణలు నిజమని నిరూపించు... లేకపోతే పరువునష్టం దావా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండు" అంటూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. మునుగోడు ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో, రాజకీయ విమర్శల పర్వం ఊపందుకుంది. మునుగోడులో బీజేపీ తరఫున కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పోటీచేస్తుండగా, అధికార టీఆర్ఎస్ నుంచి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బరిలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పాల్వాయి స్రవంతి పోటీ చేస్తున్నారు.

## మునుగోడులో బీజేపీ అభ్యర్థిగా రాజగోపాల్ రెడ్డి

-మొదటి పేజీ తరువాయి

లోని మునుగోడులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, హర్యానాలోని అదంపూర్ లో భవ్య బిష్ణోయ్, ఉత్తరప్రదేశ్ లోని గొలా గోక్రాంత్ నియోజకవర్గంలో అమన్ గిరి బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేస్తారని ఆ ప్రకటనలో పేర్కొంది. కాగా, మునుగోడు ఉప ఎన్నికకు ఈ నెల 7న నోటిఫికేషన్ వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నెల 14వ తేదీతో నామినేషన్ల గడువు ముగియనుండగా, నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 17 చివరి తేదీ. నవంబరు 3న పోలింగ్ జరగనుండగా, నవంబరు 6న ఫలితాలు వెల్లడించనున్నారు.

## మిషన్ భగీరథ పేరుతో పాత ట్యాంకులకు కలర్ వేస్తున్నరన్న వివేక్ వెంకటస్వామి

దేశ ప్రజలందరూ బీజేపీ వైపే చూస్తున్నారని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి అన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కుటుంబ పాలనను అంతమొందించాలంటే ప్రధానిమోడీకే సాధ్యమని చెప్పారు. మిషన్ భగీరథ పేరుతో పాత ట్యాంక్ లకు కలర్ వేసి రూ.40 వేల కోట్లు ఖర్చు చేశారని, మరో రూ.30 వేల కోట్లు ఖర్చు చేయబోతున్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని కేసీఆర్ రూ.5లక్షల కోట్ల అప్పుల కుప్పగా చేశాడని విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కోయలగూడెం గ్రామంలో పలువురు మునుగోడు ఉపఎన్నిక స్టీరింగ్ కమిటీ చైర్మన్ వివేక్ వెంకటస్వామి సమక్షంలో బీజేపీలో చేరారు.

శుభ తెలంగాణ RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
ఆదివారం | మేడ్చల్
9 అక్టోబర్ 2022
www.subhatelangana.in


# సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన కేంద్రకమిటి నూతన కార్యదర్శిగా షేక్ షావలి నియామకం

● పార్టీ అధికార ప్రతినిధి కొలిమి ప్రసాద్ ప్రకటన

భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు-లెనినిస్టు) ప్రతిఘటన కేంద్రకమిటి కార్యదర్శిగా షేక్ షావలిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన అధికార ప్రతినిధి కొలిమి ప్రసాద్ పంపిన పత్రిక ప్రకటనలో తెలియజేశారు. హైద్రాబాద్ మేడ్చల్-మల్కాజిగిరి, జవహర్ నగర్ ప్రాంతంలో తేది: అక్టోబర్-7,8 తేదీలలో రెండు తెలుగు రాష్ట్రాల పార్టీ ముఖ్యుల సమావేశం జరిగిందన్నారు. రెండు రోజుల పాటు జరిగిన సమావేశంలో జాతీయ, అంతర్జాతీయ సమస్యలపై చర్చించడం జరిగిందని గుర్తుచేశారు. సెప్టెంబర్-7, 2022 న గుండెపోటుకు గురై మరణించిన కేంద్ర కమిటి కార్యదర్శి కె.జేమ్స్ మరియు అక్టోబర్-6, 2021 న బ్రెయిన్ స్ట్రోకుకు గురై మరణించిన ప్రతిఘటన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రాపర్తి ధర్మనలను స్మరిస్తూ సంతాప సూచికంగా రెండు నిముషాలు మౌనం పాటించి, ఘనమైన విప్లవ నివాళులు అర్పించడం జరిగిందని తెలియపర్చారు. జేమ్స్ మరణాంతరం ఏర్పడిన లోటును పూడ్చుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి రూపొందించిన గోదావరిలోయ ప్రతిఘటన పోరాట నిర్మాణంలో పీడితవర్గాల విముక్తే లక్ష్యంగా చేసుకొని, నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్య సాధనకు పాటు పాటుడుతానని సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన పార్టీకి కేంద్రకమిటి కార్యదర్శిగా ఎన్నుకోబడిన షేక్ షావలి ప్రతినభూనారని అన్నారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా భలమైన విప్లవోద్యమ నిర్మాణానికి, వర్గపోరాలు, ప్రజా ఉద్యమాలు తీవ్ర పర్చుటానికి పార్టీని, ప్రజాసంఘాలను క్షేత్ర స్థాయి నుండి అభివృద్ధి చేసుకోవడానికి సమిష్టిగా శ్రమించాలాల్సిన అవసరం ఉందని పార్టి నూతన కార్యదర్శి షేక్ షావలి పార్టిశ్రేణులకు పిలుపునిచ్చారని ప్రసాద్ ప్రకటనలో తెలియజేశారు. నవంబరు-9, 2022 న సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన కేంద్రకమిటి ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగే కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి 39 వ వర్ధంతి సభను మరియు నవంబర్ 1 నుండి 30 వరకు గ్రామ గ్రామాన అమరవీరుల సంస్మరణ సభలను జరుపాలని, మునుగోడులో జరిగే భూటకపు పార్లమెంటరీ పంథా ఎన్నికల ద్వారా మునుగోడు ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని, నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే ప్రజల మౌళిక సమస్యల పరిష్కారం సాధ్యం అని ప్రకటిస్తూ, ఉప ఎన్నికల్లో అభివృద్ధి నిరోధక అవకాశవాద పొత్తులు, అవినీతి ఒడంబడికలతో ముందుకు వస్తున్న దళారి పాలకవర్గాలకు వ్యతిరేకంగా అభ్యుదయ పౌర, ప్రజాస్వామిక శక్తులు ఎవరైన ముందుకు వస్తే బలపర్చాలని, లేనియెడల మునుగోడు ప్రజలు భలంగా తిరస్కరించాలని, కేంద్రంలో ప్రదాని నరేంద్రమోదీ, అమిత్ షా బిజేపి ప్రభుత్వం, రెండు తెలుగు రాష్ట్రాలలో కేసీఆర్, జగన్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక, రాజకీయ, మతతత్వ విధానాలను ఖండిస్తూ పలు తీర్మానాలు చేయడం జరిగిందని పార్టి అధికార ప్రతినిధి కె.ప్రసాద్ తెలియజేశారు.



## డిప్యూటీ మేయర్ సహకారంతో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండల్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ సంతోష్ నగర్ కాలనీలో డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్తా సహకారంతో కాలనీవాసుల సొంత నిధులతో రూ. 4 లక్షల వ్యయంతో 100 మీటర్ల భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ మంత్రి చామకూర మల్లారెడ్డి సహకారంతో రానున్న రోజుల్లో డివిజను ఇంకా అభివృద్ధి చెందేలాగా కృషి చేస్తామన్నారు.సంతోష్ నగర్ అంతర్గత మార్గాలలో భూగర్భ మురుగు పారుదల వ్యవస్థను నిర్మించేందుకు ప్రతిపాదనలు చేసినట్లు చెప్పారు. త్వరలోనే శాశ్వత పరిష్కారం చేస్తాం అని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీనాథ్ , శ్రీమన్నారాయణ, భారతి, గిరి, జయసింహ, మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



జన నేతగా!!ఈరోజు ఇల్లందు నియోజకవర్గం, కామేపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏ ల 76 వ రోజు నిరవధిక దీక్ష కార్యక్రమానికి మద్దతు తెలిపిన తెలంగాణ జన సమితి ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ గుగులోత్ భద్రు నాయక్ మాట్లాడుతూ.

2017 నాడు అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.అలాగే

2022 నాడు అసెంబ్లీలో వర్షాకాల సమావేశంలో తెరాస వర్కింగ్ ప్రెసిడెంట్ వి ఆర్ ఎ హామీల డిమాండ్స్ నెరవేరుస్తామనిచెప్పి ఆ హామీని మరచరు. ఈ విధమైన వీ ఆర్ ఎ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్స్.

వీఆర్ఏల పే స్కేల్, వారసత్వ ఉద్యోగాలు, మహిళా ఉద్యోగుల ప్రసూతి సెలవులు..

ఈ న్యాయపరమైన డిమాండ్లు కూడా నేర వెరాడం లేదని ఉద్యోగులు మానసిక ఒత్తిడికి గురి అయి ఆత్మహత్యలకు పాల్ పడుతున్నారు అని ఇకనైనా ఈ

రాష్ట్ర ప్రభుత్వం న్యాయపరమైన డిమాండ్స్ పరిష్కరించని యెడల రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వీఆర్ఏల కామేపల్లి మండల అధ్యక్షులు సంపత్,తెలంగాణ జన సమితి కార్యకర్తలు నూనవత్ చంటి, భూక్య దేవ్ సింగ్ రాథోడ్, కామేపల్లి మండల తెలంగాణ జన సమితి నాయకులు అజ్మీర కృష్ణ ప్రేమ్ సింగ్, వెంకటేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా టిఆర్ఎస్

● టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే రవీంద్ర కుమార్
● రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కు పంపిణి చేసిన ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



పార్టీ కోసం పని చేసే వారికీ టిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ మండలంలోని కొండబిమనపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఎర్ర రామస్వామి ఇటీవల మృతి చెందాడు.రామస్వామి టిఆర్ఎస్ ప్రమాద బీమాలో సభ్యత్వం పొందడంతో బీమా పథకం కింద మంజూరైన రూ.2లక్షల చెక్కును ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ మృతుడి బార్య వెంకటమ్మ కు అందజేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ మాట్లాడుతూ....గ్రామా స్థాయి నుంచి పార్టీ ని పటిష్టపర్చడంలో కార్యకర్తల పాత్ర క్రియాశీలకమైందన్నారు.టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం పేదల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది అని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా పార్టీ కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలని కోరారు. కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన ప్రమాద బీమా పథకం లో సభ్యత్వం తీసుకోవాలని ఆయన అన్నారు.పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పని చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్ గౌడ్,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు TVN రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు మునికుంట్ల వెంకట్ రెడ్డి,టిఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,కడరీ తిరపతయ్య,బోడ్డుపల్లి కృష్ణ,వాడిత్య బాలు,ఇలియస్ పటేల్,ఎర్ర యాదగిరి, ఎర్ర విజయ్ కుమార్,సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం పెద్ద చెరువుకు ప్రత్యేక పూజలు



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని పెద్ద చెరువు గత నాలుగు దశాబ్దాల నుండి శనివారం పూర్తిగా నిండి అలుగు పారుతున్న సందర్భంగా ఈ ప్రాంత ప్రజలు, రైతులు, ప్రజలందరూ, సుఖ సంతోషాలతో, సుభిక్షంగా, పాడి పంటలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని జల పూజ కార్యక్రమం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎ బ్లాక్ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జాతీయ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి,మంచాల మండల జెడ్పీటీసీ మర్రి నిత్య నిరంజన్ రెడ్డి, పిసిసి కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇసి శేఖర్ గౌడ్ మామ, ఇబ్రహీంపట్నం మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కోమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పండాల శంకర్ గౌడ్ ,కిసాన్ సెల్ నాయకులు గుండ్ల వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ఎదుల్ల జంగ రెడ్డి,కౌన్సిలర్ సునీత వెంకట్ రెడ్డి,ఎంపీటీసీ జయ నందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి రామ్ రెడ్డి,సంరెడ్డి మహిపాల్ రెడ్డి,కిసాన్ సెల్ నాయకులు తాళ్ళ పల్లి కృష్ణ,మాజీ సర్పంచ్ బుపతి గళ్ళ రాజు, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాయకులకు దిశానిర్దేశం

● మునుగోడు నియోజకవర్గంలో
● ఎల్బినగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



మునుగోడు నియోజకవర్గ ఉపఎన్నిక నేపథ్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ 17 (రత్న నగర్)వార్డ్ 18 (హనుమాన్ నగర్)లకు బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఎల్బీనగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఇంఛార్జిగా నియమించారు. ఈ మేరకు శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈ రోజు స్థానిక నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో మునుగోడులో జరగబోయే ఉపఎన్నికలో TRS (BRS ) గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ BRS పార్టీ నాయకులు నర్సిరెడ్డి,దామోదర్ రెడ్డి,మల్లేశం,కిరణ్,శశిధర్ రెడ్డి,అమర్,రాంరెడ్డి, మాన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,నాయకులు ఓరుగంటి వెంకటేష్, ఎల్.బి.నగర్ నియోజకవర్గ పలు డివిజన్ల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,సత్యంచారి,లింగాల రాహుల్ గౌడ్, పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీరాంజనేయ స్వామి ఆలయానికి విరాళం

కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామ వీరాంజనేయ స్వామి వారి దేవాలయానికి బాన్సువాడ పట్టణానికి చెందిన సురేష్ గుప్తా దంపతులు ఆలయ అభివృద్ధి కొరకు 25 వేల రూపాయలు విరాళంగా అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ భగవంతుని సన్నిధానంలో సేవ చేసుకోవడం ఆలయ అభివృద్ధి కొరకు దేవుని సన్నిధానంలో విరాళంగా ఇవ్వడం నాయక అదృష్టమని భగవంతుడు పంట పొలాలను ప్రజలందరినీ చల్లగా చూడాలని కోరుతూ అనంతరం ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి తేజ స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సోమనర్సోజి కుటుంబాన్ని పరామర్శించిన కొడకండ్ల మండల కాంగ్రెస్ నాయకులు



జనగామ జిల్లా కొడకండ్ల మండలం రామవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సమితి ప్రెసిడెంట్ మాజీ సర్పంచ్ దుంబాల సోమనర్సోజి గారు నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ వారితో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె ముంతల సోమ నరసయ్య, పట్టణ అధ్యక్షులు మసురం రవీందర్, రామవరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేటి రాములు, సీనియర్ నాయకులు పెంతల సూరి కాంటెస్టెడ్ ఎంపీటీసీ పులి సుధాకర్, వార్డ్ మెంబర్ శ్రీను, వార్డు మెంబర్ బాలోజి, నియోజకవర్గ యూత్ నాయకులు జాటోత్ రాము నాయక్, ఎఫ్ఎస్సిఎస్ డైరెక్టర్ వీరదాసు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతన పింఛన్ల కార్డులు ను పంపిణీ చేసిన కౌన్సిలర్ భాగ్యలక్ష్మి




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఆసరా పింఛన్ కార్డులను శనివారం డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలోని ఎనిమిదో వ వార్డ్ కౌన్సిలర్ శీలం భాగ్య లక్ష్మి శ్రీనివాస్,చేతుల మీదగా వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు పెన్షన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ వీరస్వామి, తదితరులు ఉన్నారు

## కాంగ్రెస్ జెండా పేదోడికి అండ

మాలోత్ నెహ్రూ నాయక్



కాంగ్రెస్ పార్టీ జెండా ప్రతి పేదోడికి అండ అని డోర్నకల్ నియోజకవర్గ బాధ్యులు టి పి సి సి కమిటీ మెంబర్ మాలోత్ నెహ్రూ నాయక్ అన్నారు. డోర్నకల్ మండలంలో అయిన విస్తృతంగా పర్యటించి అనారోగ్యంతో బాధపడుతున్న మరియు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పలువురి కుటుంబాలను పరామర్శించిన ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ధన్య తండా గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నెహ్రూ నాయక్, మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి,ప్రతి కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి ఎస్ జగదీష్, రాష్ట్ర నాయకులు లాలు నాయక్, సీనియర్ నాయకులు బిక్నా నాయక్, అనంతుల ఉపేందర్ గౌడ్, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

## అనాధలకు పండ్లు పంపిణి

ముున్సిపల్ ఉద్యోగి ఎస్ ఎస్ ప్రసాద్



సూర్యాపేట పట్టణానికి చెందిన కీ.శే సోమగాని కమల రమణయ్య జన్మదినం సందర్భంగా ఆమె కుమారుడు మున్సిపల్ ఉద్యోగి ఎస్.ఎస్.ఆర్ ప్రసాద్ మరియు మిత్రులు శ్రవణ్ కుమార్ వై. వెంకటేశ్వర్లు ఆధ్వరంలో పట్టణంలోని దురాజ్ పల్లి నందు గల ఆలేటి ఆటం అనాధ ఆశ్రమంలో ని అనాధలకు పండ్లు బ్రేడ్ బియ్యము సబ్బులు పంపిణి చేయడము జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు వనజ శివ తదితరులు పాల్గొన్నారు.

# అకాలంగా కురిసిన వర్షానికి ఇల్లు కూలిపోయిన కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కొడకండ్ల మండల కాంగ్రెస్ నాయకులు



కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీకి చెందిన బాలెమూల అనిల్ ఇల్లు అకాలంగా కురిసిన భారీ వర్షానికి కూలిపోవడంతో శనివారం రోజున జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ సమక్షంలో వారి కుటుంబానికి అరకింట బియ్యం మరియు ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ సందర్భంగా కొడకండ్ల మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మార్వో తో ఫోన్లో మాట్లాడి వారి కుటుంబానికి తక్షణమే ఆదుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె ముంతల సోమ నరసయ్య పట్టణ అధ్యక్షులు మసురం రవీందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చుంచు యాదగిరి స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ మల్లేష్ ఉప్పలయ్య, లక్ష్మక్క పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు జంపాల శ్రీనివాస్, ధరావత్ హేమాని నాయక్ మైదం చెరువు తండా గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోత్ సిద్దు నాయక్ ఉప్పలయ్య తోట కర్ణాకర్ గ్రామ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పోడు భూముల సమస్యలలో కలెక్టర్ విస్తృత పర్యటన.

- అధికారులకు ఆదేశాలు జారీ.
- క్లెయిమ్స్ వేగవంతం చేయాలి.



మహబూబాబాద్ జిల్లాలో కలెక్టర్ శశాంక అధికారులను భూముల క్లెయిమ్స్ పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. శనివారం గూడూరు, కొత్తగూడెం,మండలల్లో పోడు భూముల క్లెయిమ్స్ పరిశీలన సర్వే క్షేత్రస్థాయిలో కలెక్టర్ శశాంక వేగవంతం చేయడం జరిగింది. కొత్తగూడెం మండలం మాసంపల్లి తండా, గాంధీనగర్,గూడూరు మండలంలోని సీతానగరంలో, భూముల పరిశీలన ప్రక్రియ కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు అంశాలపై ఆదేశాలు జారీ చేసి, ఎఫ్.ఆర్.సి కమిటీలకు స్థానిక ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ సూచనలు ఇస్తూ అర్హులైన పోడు భూముల పరిశీలన మరియు వ్యవసాయదారులందరికి పట్టాలు ఇచ్చే విధంగా ఎఫ్ఆర్సి కమిటీ లు వేసుకోవాలని ప్రజా ప్రతినిధులకు మండల స్థాయిలో అధికారులకు ఆదేశాలు జారీ చేసి,జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పోడు భూముల సమస్యలు తీర్చాలని నిర్ణయించుకోవడం,అదేవిధంగా కొత్తగూడ మండలంలో 35,347 ఎకరాలకు గాను 8,617 క్లెయిమ్ లో అందాయని అదేవిధంగా గూడూరు మండలానికి సంబంధించిన 16,779 ఎకరాల గాను 6,663 క్లెయిమ్ లు వచ్చాయని అన్నింటినీ క్షుణ్ణంగా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి యాప్ లో క్యాప్చర్ చేయాలని కలెక్టర్ శశాంక్ శర్మ సూచించడం జరిగింది. ఎఫ్.ఆర్.సి కమిటీలు అర్హులైన అటవీ హక్కుల చట్టానికి లోబడి ఉన్న వ్యవసాయదారులందరికి పట్టాలు ఇచ్చే విధంగా ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు సహకరించాలని గిరిజన సంక్షేమ అధికారి ఎర్రయ్య,ను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడ తహశీల్దార్ నరేష్ గూడూరు డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు ఎంపీడీవోలు భారతీ, విజయలక్ష్మి కొత్తగూడ ఉప సర్పంచ్ గుగులోత్.నరేష్ ఎఫ్ ఆర్ వో, ఆర్ వో లు ఎండి వజహద్, సురేష్ స్థానిక ఎఫ్ఆర్సి కమిటీలను వేసుకొని పోడు భూముల సమస్యలు తీర్చాలని వ్యవసాయదారుల అందరికీ తగిన న్యాయం చేయాలని కలెక్టర్ శశాంక ఆదేశాలు ముమ్మరం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు, గ్రామస్తులు,రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# నూతన పెన్షన్ దారులకు నగదు పంపిణీ



కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గోధుమేగాం గ్రామంలో నూతన పెన్షన్ దారులకు గ్రామ సర్పంచ్ మల్లీ పోచవ్వ చేతుల మీదుగా నగదు పంపిణీ చేశారు అనంతరం ఈ కార్యక్రమంలో తెరాస పార్టీ నాయకులు పెంచందాలు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డా లక్ష్మమ్మకు నివాళులర్పించిన తల్లాడ జడ్పీటీసీ దిరిశాల ప్రమీల దంపతులు

సత్తుపల్లి ఎంపీపీ దొడ్డా హైమావతి అత్త దొడ్డా లక్ష్మమ్మ ఇటీవల మృతిచెందారు. శనివారం సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంలో ఆమె దశదిన కర్మ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తల్లాడ జడ్పిటిసి దిరిశాల ప్రమీల, టిఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాప సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో తల్లాడ ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు ఆదూరి వెంకటేశ్వర్లు,ఉన్నారు.

# ఢిల్లీలోని హైస్కేటింగ్ ఛాంపియన్ లో విజయం సాధించిన కొంపల్లి ఎన్.సి.యల్. నివాసి మనికంఠ ప్రభాస్ వర్మా.


- క్యాంస పథకాన్ని సాధించిన జతిన్ వర్మ.
- అభినందించిన శివాజి రాజు.







కొంపల్లి మున్సిపల్ పరిధిలోని ఎన్.సి.యల్. కాలనీ కి చెందిన మణికంఠ ప్రభాస్ వర్మ ఢిల్లీలో ఐస్ స్కేటింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మరియు ఓలంపిక్ అసోసియేషన్ సోంయుక్తంగా నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ ఐస్ కేటింగ్ ఛాంపియన్ షీప్ లో తెలంగాణలోని కొంపల్లి మున్సిపాలిటీ పరిదిలోని ఎన్.సి.ఎల్.కి చెందిన యువకుడు స్వర్ణ పథకం సాధించారు.16 సంవత్సరాలు ఉన్న ఈ యువకుడు గత నెల 26 నుండి ఈ నెల 5వ తేది న ఢిల్లీలో నిర్వహించిన పోటీలో ఎన్.సి.ఎల్. కాలనీ నివాసి మనికంఠ వర్మ జాతీయ స్థాయికి ఎంపికాయ్యడు. గెస్ట్ అఫ్ హానర్ పూజ మిశ్రా చేతుల మీదుగా స్వర్ణ పథకం అందుకున్నాడు. ఇది ఇలా ఉంటే కాంస్య పథకాన్ని కూడా ఇదే కాలనీకి చెందిన భూపతి జతిన్ రాజు కాంశ్య పథకాన్ని కైవసం చెసుకున్నారు. గత సంవత్సరంలో జరిగిన ఇంటర్ డిస్టిక్ కాంపిటీషన్లో సిల్వర్ సాధించాడు. మణికంఠ వర్మ ఈసారి తెలంగాణ రాష్ట్రానికి బంగారు పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. తెలంగాణ ప్రభుత్వం వారు సహకరిస్తే జాతీయస్థాయిలో మరింత ఉత్సాహంతో తెలంగాణ రాష్ట్రంలో సత్తా చాటుతామని మణికంఠ వర్మ తెలిపారు.ఇలాంటి పథకాలను సాధించిన యువకులను స్థానిక యువ నాయకులు భారతీయ పార్టీ సీనియర్ నాయకులు శివాజీ రాజ్ అభినందించారు.వారు మాట్లాడుతూ అన్ని రంగాలలో యువకులు ఉత్సవాం చూపిస్తున్న విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాయించాలని వారున్నారు.యువకులు.విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఉండాలంటే క్రీడాలలో ముందుకు రానియలని దానికి గాను తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ప్రభుత్వ ఉండాలని పెర్కొన్నారు.యువతకు తనవంతు సఃఅకారం ఎల్లవెల్లల ఉంటుందని హామి ఇచ్చారు.ఇలాంటి విజయలు సాదించి విజయకేతనం ఎగరవేసిన ఛాంపియన్స్ ని వారు అభినందించారు.


SL No. TS-10/22-028

Ice Skating Association of Telangana

Affiliated to Olympic Association of Telangana

Merit/Participation Certificate

DOB : 22-03-2008

This is certified that DANDU SHIVA MANIKANTA PRABAS VARMA participated in the Telangana Open Ice Skating Championship held on 5th October 2022 at iskate Ambiance Mall, Grugaon.

Secure Place: Ist

Age group : Group - C

Secretary
M A Quadeer
Ice Skating Association of Telangana

President
D Deepak Kumar
Ice Skating Association of Telangana

# రక్షిత కౌలుదార్లకు ప్రభుత్వం సర్వే చేసి పట్టాలు వెంటనే ఇయ్యాలి





స్వాతంత్ర్యం రాక ముందు నుండి మిగులు భూములు నందివనపర్తి, సింగారం,తాటిపర్తి,కుర్మిద్ద గ్రామాలలో సర్వే నంబర్ 148 నుండి 266 లో 1400ఎకరాల భూమికి 500 మంది దున్ను తున్న రక్షిత కౌలుదార్లకు ప్రభుత్వం సర్వే చేసి పట్టాలు వెంటనే ఇయ్యాలి

ఏ ఐ కె ఎస్, ఏఐఏడబ్ల్యూ ఈ సందర్బంగా తెలంగాణ రైతు సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మధుసుదన్ రెడ్డి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ..శనివారం ఆలయ ఈ ఏ ప్రవీణ్ కుమార్ ఒక పత్రిక పేపర్లో మాట్లాడుతూ ప్రకటన చేశారు ఓంకారేశ్వర దేవాలయ భూములు సర్వే చేసి. కమిటీ వేసి ఆకమిటీ ఆధారంగా కొత్త కౌలును నిర్ణయం చేసినంక రైతులు కౌలు చెల్లించాలని చెప్పారు)లి

మీరు చేసిన ప్రకటనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము

నాలుగు గ్రామాల పరిధిలో వున్నా మిగులు భూములను మన దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు నుండి రక్షిత కౌలుదారులు భూములను సాగుచేస్తు బావులుతవ్వి మొట్లు కొట్టి బోర్లు వేసి కరంటు రైతులపేరా మంజూరు ఐయ్యి భూములను అభివృద్ధి చేసి రక్షించారు కాబట్టే 1950 సంవత్సరంలో భూ చట్టం వచ్చిన తర్వాత అప్పట్లో సాగుచేస్తున్నా రక్షిత కౌలుదారులకు. రక్షిత కౌలుదారి చట్ట ప్రకారంగా 37ఏ సర్టిఫికెట్ ఇచ్చారు. మరి కొంత మందిని రక్షిత కౌలుదారు గా గుర్తించి రికార్డుల్లో పేర్లు నమోదు చేసినారు. 37ఏ సర్టిఫికెట్ ప్రకారంగా.38 ఈ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉండగా భూ యజమానులు చదువు రాణి రక్షిత కౌలుదారులను మోసం చేసి దొంగ పత్రాలు సృష్టించి 1953 సంవత్సరంలో పైల్ నంబర్ 53/9 ద్వారా ఓంకారేశ్వర దేవాలయం పేరుణ దానం ఇచ్చినట్లు దొంగ పాత్ర లను సృష్టించారు తప్ప. దేవుని పేరా రిజిస్ట్రేషన్ గాని పట్ట గాని ఈనాం గానిలేదు. కౌలు రైతులను మోసం చేసి దేవుని పేరు చెప్పి నాలుగు తరాల నుండి శిస్తులు వసూలు చేసి రక్షిత కౌలుదారులను నిలువునా దోపిడీ చేసినారు ఎండో మెంటువారు . రైతులు వా రిదగ్గర వున్నా సర్టిఫికెట్ లు పట్టుకొని ఈవి మాభూములు మీకెందుకు కౌలు చెల్లించాలనీ ఎండో మెంటు వారిని మీదగ్గర ఏమి ఆధారాలు ఉన్నవో తేవాలని వేలం పాటల సందర్భంగా అనేక సార్లు నిలదీసిన వారు ఆధారాలు చూపలేదు కాబట్టి శిస్తులు కొంత కాలంగా చెల్లించడం మానేశారు.

ఈ భూములు ఓంకారేశ్వర దేవాలయనీవి కావు స్వాతంత్ర్యం రాక ముందు నుండి అట్టి భూములను దున్నుతూ రక్షించారు కాబట్టి 1950 భూచట్టప్రకారం రక్షిత కౌలు దారులుగా గుర్తించి వారికీ ప్రభుత్వం హక్కులు కల్పించింది కాబట్టి ఈ భూములు రక్షిత కౌలుదారులవి. మరి ఈ భూములు ఓంకారేశ్వర దేవాలయం కానప్పుడు మీరు ఈ భూములను సర్వే చేసి కమిటీ వేసి కొత్త కౌలు నిర్ణయం చేస్తాము అనడం మీకు ఎక్కడిది హక్కు . మీ ప్రకటన చూస్తుంటే మరోసారి రక్షిత కౌలుదారులను మోసం చేయడానికి మీరు సిద్ధం ఐతున్నట్లుగా ఉంది మీరు చేసిన ప్రకటనను మేము తీవ్రంగా వ్యతిరే కిస్తున్నాము. ఇప్పిటికే తరతరాల నుండి వారి దగ్గర కౌలు వసూలు చేసి నిలువెల్లున ముంచారు మీరు ఈభూముల జోలికి రావద్దు అని తెలియ జేస్తూ.రక్షిత కౌలుదారులు సాగు చేస్తున్నా భూములపైన ప్రభుత్వం వెంటనే స్పందించి పట్టా పాస్ పుస్తకాలు ఇయ్యాలి లేదంటే భవిష్యత్ లో అనేక సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామనీ హెచ్చరించారు.

# పోడు భూముల సర్వే లో ఆకస్మికంగా పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ డేవిడ్



మహబూబాబాద్ జిల్లా బయ్యారం: మండలంలో పోడు భూముల క్లైమ్ ల పరిశీలనలో పోడు భూముల సర్వే పనులను మండల అధికారులు తహశీల్దార్ అనంతుల రమేష్ , ఎంపిడిఓ చలపతిరావు , స్తానిక పంచాయితి కార్యదర్శులు శనివారం గురి మెళ్ల , గౌరారం , బాలాజీ పేట, తి త్రీ తండా, తదిలర ప్రాంతాలలో సర్వే జరుగుతుండగా సర్వే పనుల పురోగతిని పరిశీలించేందుకు జిల్లా అడిసనల్ కలెక్టర్ డేవిడ్ ఆకస్మికంగా తనికి చేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ నవంబర్ 30 లోపు పోడు భూముల పరిశీలించి ప్రత్యేక యాప్ ద్వారా లబ్ది దారుల వివరాలు పొందు పర్చాలని , పనులు పారదర్శకంగా జరిగే విదంగా చూపడాలని అధికారులను ఆదేశించారు . అధికారులు పనులలో అలసత్వం వమించకుండా త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫారెస్టు ఎఫ్ ఆర్ ఓ సువర్చల , డిఆర్ ఓ , భీట్ అధికారులు , స్తానిక కమిటి నాయకులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నిరు

# మునుగోడు గెలుపే లక్ష్యంగా!!



మాలో తు. వెంకటేష్ మునుగోడు గెలుపే లక్ష్యంగా బయలుదేరిన ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు ఇల్లందు నియోజకవర్గ నాయకులు . మునుగోడు నియోజకవర్గంలో 3 నవంబర్ 2022 నాడు జరగబోయే ఉప ఎన్నికలలో కెసిఆర్ గారు తమకు మునుగోడు నియోజక వర్గం అయినా మునుగోడు మండలంలోని కొంపల్లి గ్రామ పంచాయతీ లో ప్రచారం చేయుట కొరకు బాధ్యతలు అప్పగించారు అని తెలియజేశారు. మునుగోడు నియోజకవర్గంలో 22 రోజులపాటు పర్యటించి తమ పార్టీ యొక్క పథకాలను గురించి ముఖ్యంగా రైతులకు 24 గంటల ఉచిత కరెంటు రైతు బంధు, రైతు బీమా, ఆసరా పెన్షన్, మిషన్ భగీరథ, దళిత బంధు , త్వరలో రాబోయే గిరిజన బంధు పథకాలు మరెన్నో పథకాలు గురించి మునుగోడు ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని తెలియజేశారు. ఈ ప్రచారానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఎమ్మెల్సీ తాతా మధు , ఇల్లందు మార్కెట్ చైర్ పర్సన్ బానోత్ హరిసింగ్ నాయక్, ఎలమద్దల రవి, బోమర్ల ప్రసాద్ ,రాధాకృష్ణ , పరుచూరి వెంకటేశ్వర్లు ,వార రవి మరియు ముఖ్య నాయకులు బయలుదేరడం జరిగిందని తెలియజేశారు.

# పేద పిల్లలకు సేవ చేయడం ఆత్మసంతృప్తి

- లయన్స్ టీచర్స్ క్లబ్అధ్యక్షులు రాయి పెల్లి. యాకయ్య
- పేద పిల్లలకు సేవ చేయడం ఆత్మసంతృప్తినిస్తుందని లయన్స్ టీచర్స్ క్లబ్ అధ్యక్షులు రాయిపల్లి యాకయ్య అన్నారు




WORLD PERSONALISED SERVICE DAY సందర్భంగా చింతల సురేష్ మానస దంపతుల సహకారంతో బీరప్ప నగర్ లో ఆటో డ్రైవర్ పిల్లలకు స్కూల్ బ్యాగులు,పరీక్ష ప్యాడ్లు మరియు ఆటో డ్రైవర్ అశోక్ కు నూతన వస్త్రాలను అందించడం జరిగింది అదేవిధంగా వెంకటేశ్వర ఆలయ పూజారికి వస్త్రదానం ఆలయం ముందున్న బిచ్చగాళ్లకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చింతల సురేష్ గారు ఆటో డ్రైవర్ అశోక్,పూజారులు తదితరులు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com